


పోలీసు పిల్లల సమ్మర్ క్యాంపులో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐ.పి.ఎస్. గారి ఆధ్వర్యంలో మే 1 నుండి 31 తేదీ వరకు వెల్ఫేర్ లో భాగంగా పోలీసు సిబ్బంది పిల్లలకు వేసవి శిక్షణ శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన, మహోన్నతమైన వ్యక్తులచే పిల్లలకు మోరల్స్ అండ్ ఎథిక్స్ ను నేర్పించుటకు శ్రీకారం చుట్టడం జరిగింది.

ఈ రోజు శ్రీ బాలచంద్ర, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శిబిరానికి విచ్చేసి పిల్లలకు మంచిగా ఉండటం ఎలా?అంటూ 10 విషయాలను తెలియపరిచారు. పిల్లలలో ఉత్సాహాన్ని నింపుకోవడం కోసం చిన్న పోటీ నిర్వహించి అందులో విజేత అయిన షణ్ముఖ ప్రియకు వంద రూపాయలు నగదు బహుమతి కూడా అందజేశారు.

మనకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అన్నివేళలా మన దగ్గర పోలీసులు ఉండరు కదా? మరి మనం మనల్ని ఎలా రక్షించుకోవాలి అని పది విషయాలు తెలియజేశారు.

1)అప్రమత్తంగా ఉండడం

2) భద్రత కోసం సామాగ్రి

3) ఇతరుల సాయం కోరడం

4) గట్టిగా అరవడం

5) అనుచిత స్పర్శ వద్దు

6) నిర్భయంగా ఉండడం

7) అనంత శక్తి నీవే

8) ప్రతిఘటించండి

9) బాధను పంచుకోండి

10)100 / 1098కు కాల్ చేయడం.

పై పది విషయాలు పిల్లలకు తెలియపరచి వీటిని ఎలా ఉపయోగించాలి అనేటువంటి సూక్ష్మ పద్ధతులు కూడా తెలియపరచి పిల్లలను ఎంతో ధైర్యాన్ని ఉత్సాహాన్ని నింపడం జరిగింది. - శిబిర నిర్వాహకులు